'శ్వేతార్క'లో ఐదున్నర అడుగుల గౌరమ్మ

కాజీపేట, సెప్టెంబర్ 11: కాజీపేటలోని శ్వేతార్క మూల గణపతి దేవాలయంలో జ్యేష్టాష్టమిని పురస్కరించుకుని బుధవారం జ్యేష్టాలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల నుంచి సేకరించిన పసుపుతో ఐదున్నర అడుగల ఎత్తుతో పెద్ద గౌరమ్మను తయారు చేసి అలంకరించారు. అయిన వోలు రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సాయి కృష్ణ శర్మ, తిగుళ్ల శ్రీనివాస శర్మ, వెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు.

మండపానికి 'వల' రక్ష!

బస్టాండ్ సెంటర్‌లో కోతులు రాకుండా వినాయకుడి మండపానికి రక్షణగా కట్టిన వల

శాయంపేట, సెప్టెంబర్ 11 : వినాయకుడికీ కోతుల బెడద తప్పడం లేదు. మండలంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాల వద్ద పెట్టిన లడ్డు, పండ్లు, కాయలు ఇతర సామాగ్రిని కోతులు ఎత్తుకెళ్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గుంపులుగా వస్తున్న వానర మూకతో నిర్వాహకులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో దేవుడిని కాపాడేందుకు నిర్వాహకులు వలలను రక్షణగా పెడుతున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కోతులు రాకుండా మండపానికి అడ్డుగా పెద్ద వలను కట్టారు. మండలంలోని అన్ని మండపాల్లోనూ ఇలా వలలను అడ్డుగా కట్టిన దృశ్యాలే కనిపించాయి.

18 నుంచి డీఎడ్ సెకండియర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 11 : డీఎడ్ సెకండియర్ పరీక్షలను ఈ నెల 18 నుంచి 24 వరకు నిర్వహించనున్నటట్లు డీఈవో డీ వాసంతి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు ఉంటాయని, హాల్‌టికెట్లు www.bse.telangana.gov.inలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందు హాజరుకావాలని సూచించారు.

కోనోకార్పస్ చెట్లను తొలగించాలి

ఆత్మకూరులో కోనోకార్పస్ చెట్లు

ఆత్మకూరు, సెప్టెంబర్ 11 : ప్రజలకు కీడు చేసే కోనోకార్పస్ (ఏడాకుల) చెట్లను వెంటనే తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గతంలో డివైడర్లు, పల్లె ప్రకృతి వనాలు, శ్మశానవాటికల్లో ఈ మొక్కలను నాటారు. పలు కాలనీలకు ఈ మొక్కలను పంపిణీ చేశారు. ఏపుగా పెరిగిన వీటితో తమ ఆరోగ్యానికి హాని కలుగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వీటిని తొలగించాలని కోరుతున్నారు.

కేయూను సందర్శించిన ఈసీ సభ్యుడు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 11: కేయూలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగాన్ని పాలక మండలి సభ్యుడు పుల్లూరు సుధాకర్ బుధవారం సందర్శించి పనితీరును పరిశీలించారు. లైబ్రరీ, తరగతుల నిర్వహణ, సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విభాగాధిపతి ప్రొఫెసర్ పీ శ్రీనివాసరావుతో పాటు టీ యాదగిరిరావు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులతో సుధాకర్ ముచ్చటించారు.

గణనాథుడికి ఘనంగా పూజలు

సుధానగర్‌లో ఆర్మీడ్రెస్‌లో వినాయకుడు

హనుమకొండ : పద్మాక్షి కాలనీలో గరిక గజమాలతో ప్రత్యేక అలంకరణలో లక్ష్మీగణపతి

- కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు
- పలు ఆకారాలతో ఆకట్టుకుంటున్న ప్రతిమలు
- వేయిస్తంభాల దేవాలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పూజలు

హనుమకొండ చౌరస్తా/ హనుమకొండ/ పరకాల, సెప్టెంబర్ 11 : గణపతి నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఐదోరోజు బుధవారం మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో స్వామివారిని సర్ప గణపతిగా అలంకరించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేశ్‌బాబు దంపతులు పాల్గొని స్వామివారికి గరిక పూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఉభయదాతలుగా మంచికట్ల గోపీనాథ్, తాళ్లూరి వెంకటేశ్వర్‌రావు దంపతులు వ్యవహరించారు. మహిళా భక్తులు విజయలక్ష్మి, నిర్మల, పద్మావతి, శోభారాణి సేవలందించారు. కాగా, హనుమకొండ సుధానగర్‌లోని శ్రీనూతన గజాణన మండలి కమిటీ ఆధ్వర్యంలో వినూత్నరీతిలో ఏర్పాటు చేసిన ఆర్మీ వినాయకుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఏటా వినాయకుడి విగ్రహాల ఏర్పాటుతో ప్రజలకు ఒక సందేశమివ్వాలని ఇలా ఏర్పాటు చేసినట్లు కమిటీ నిర్వాహకుడు జనగాని శంకర్ తెలిపారు. హనుమకొండ పద్మాక్షికాలనీలోని స్వయంభూ సిద్ధేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మీగణపతిని గరిక గజమాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు సిద్ధేశుని రవికుమార్, సురేశ్‌కుమార్ తెలిపారు. పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో ఉన్న జ్యోతి రైస్ మిల్లు వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భక్తులు ఉండ్రాళ్లతో అభిషేక పూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

హనుమకొండ చౌరస్తా : వేయిస్తంభాల గుడిలోని గణనాథుడికి పూజలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేశ్‌బాబు దంపతులు

పరకాల : వెల్లంపల్లి రోడ్డులో ఉండ్రాళ్ల అభిషేకంలో పాల్గొన్న భక్తులు

గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

పరకాల/ఆత్మకూరు, సెప్టెంబర్ 11: వినాయక నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పరకాల మున్సిపల్ కమిషనర్ నర్సింహ తెలిపారు. పట్టణ శివారులోని చలివాగు వద్ద నిమజ్జన ఏర్పాట్లతోపాటు, రోడ్డు వెంట చెట్ల తొలగింపును ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో వాహనాలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణం నుంచి దారి పొడవునా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, సారయ్య, బీఆర్ఎస్ నాయకుడు శనిగరపు నవీన్ ఉన్నారు. ఆత్మకూరు మండలం కటాక్షపురం పెద్ద చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాట్లను తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సంతోశ్ కుమార్, డీఈ వేణుగోపాల్ పరిశీలించారు.కట్ట ప్రదేశాన్ని చదును చేయించాలని పంచాయతీ కార్యదర్శి అరుణను ఆదేశించారు.

నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

మడికొండ : గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేశ్ మండపాల నిర్వాహకులకు బుధవారం పలు సూచనలు ఇచ్చారు. డీజేలు, హైవోల్టేజ్ స్పీకర్లకు అనుమతి లేదన్నారు. నిర్వాహకులు మద్యం సేవించవద్దన్నారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ఊరేగింపు చేసుకోవాలని సూచించారు.

పరకాల : దారిలో చెట్ల తొలగింపును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నర్సింహ

ఆత్మకూరు : కటాక్షపురం పెద్ద చెరువును పరిశీలిస్తున్న అధికారులు

'మెడికల్ షాపుల్లో అనుచిత వ్యాపారాన్ని అరికట్టాలి'

వినతిపత్రం అందజేస్తున్న పల్లెపాడు దామోదర్

నయీంనగర్, సెప్టెంబర్ 11: మెడికల్ షాపుల్లో అనుచిత వ్యాపార పద్ధతులను అరికట్టాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ యోగానందాన్ని కలిసి వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో వినియోగదారుల రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు, చక్రపాణి, ఏఐసీడబ్ల్యూసీ జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు దొంతి శిల్పారెడ్డి, నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెండోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వీఎన్ వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు గైని రత్నాకర్, గడప రవికుమార్ పాల్గొన్నారు.

'కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 11: హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి దవాఖాన(జీఎంహెచ్)లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ కమిటీ నిర్ణయం మేరకు జీఎంహెచ్‌లో బుధవారం సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు 25 ఏళ్లుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, పనికితగిన వేతనాన్ని ఇవ్వడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం 28న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ జీఎంహెచ్ అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి అనిల్, నాయకులు పుష్పమాల, కోమల, రమ, సాబేరా, రజిత, శారద, వంశీ, రాజేశ్, సదానందం, కరుణ, శ్యామల పాల్గొన్నారు.

నష్టం వివరాలను వెంటనే సమర్పించాలి

కలెక్టర్ పీ ప్రావీణ్య

మాట్లాడుతున్న కలెక్టర్ పీ ప్రావీణ్య

హనుమకొండ, సెప్టెంబర్ 11 : ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం వివరాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. భారీ వర్షాలతో జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3కోట్లు కేటాయించిందని తెలిపారు. వర్షాల వల్ల కలిగిన నష్టానికి ఈ నిధులను వినియోగించనున్నట్లు చెప్పారు. సంబంధిత శాఖల అధికారులు ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని అన్నారు. నష్టం జరిగిన ప్రాంతాల్లో త్వరగా పనులను ప్రారంభించాలని ఆదేశించారు. హనుమకొండ ఆర్డీవో వెంకటేశ్, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్‌బాబు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈవో వాసంతి, జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ వెంకటనారాయణ, గ్రేటర్ ఈఈ రాజయ్య పాల్గొన్నారు.

'రైతులకు ఉపయోగపడేలా చట్టం ఉండాలి'

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హనుమకొండ, సెప్టెంబర్ 11: రైతులకు ఉపయోగపడేలా నూతన రెవెన్యూ చట్టం-2024 ఉండాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ధరణి పోర్టల్‌ను సవరించాలని, సాదాబైనామాను అమలు చేయాలని, ప్రతి గ్రామానికి రెవెన్యూ ఉద్యోగిని నియమించాలని, ఏటా జమాబంది చేపట్టాలని సూచించారు. రుణం తీసుకున్నపుడు పాస్‌బుక్ లేకుండా 1బిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సలహాదారుడు డాక్టర్ వీరస్వామి, రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఐతం నాగేశ్, జెండా అబ్బయ్య, సిర్ల రవీందర్, బొల్లు ఎల్లయ్య పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఎమ్మెల్యే కడియం ఆర్థికసాయం

విద్యార్థినికి ఆర్థికసాయం చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ, సెప్టెంబర్ 11 : నిరుపేద విద్యార్థికి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేశారు. చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఇట్టబోయిన రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి కూతురు అమూల్య కాలేజీ ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉండడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం బుధవారం హనుమకొండలోని తన నివాసంలో విద్యార్థిని చదువునకు ఆర్థికసాయం అందజేశారు.

ఎస్‌బీఐ శాఖ ఏర్పాటుకు కృషి

చిల్పూర్ మండలానికి చెందిన రైతులు ఎమ్మెల్యే కడియంను హనుమకొండలో కలిశారు. మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు అధికారులు పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి మండలంలో ఎస్‌బీఐ కొత్త బ్రాంచ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ మారబోయిన ఎల్లయ్య, బుచ్చి రాములు, పులికాసి రాజయ్య, జక్కుల వీరయ్య, కొండ తిరుపతి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

ధర్మసాగర్: ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ధర్మసాగర్, వేలేరు మండలాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెక్కులు పంపిణీ చేశారు. రెండు మండలాల్లో రెండు నెలల్లోనే 300 చెక్కులు అందజేసినట్లు ఆయన తెలిపారు. తహసీల్దార్లు సదానందం, కోమిని, ఎంపీడీవో అనిల్ కుమార్, ఆర్ఐ కిరణ్ పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

దామెర, సెప్టెంబర్ 11 : గృహజ్యోతి పథకంలో విద్యుత్ మీటర్ల కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఏఈ గుర్రం రమేశ్ సూచించారు. బుధవారం సింగరాజుపల్లిలో సర్వే నిర్వహించారు. మీటర్లు లేని వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఏఈ మాట్లాడుతూ రూ.938లకే మీటర్ అందిస్తున్నట్లు తెలిపారు.

WANTED
English & Maths Lady Teachers for 1st to 5th Classes
SALARY
Rs.10,000/- to Rs.15,000/-
NEW RISING SUN HIGH SCHOOL
KOTHAWADA, WARANGAL
M: 8008273888

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

★Hyd. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు ఫర్ సేల్... మీ పిల్లల బంగారు భవిష్యత్తు... శ్రీశైలం హైవే. Cont: 8008091512.
NT-332647

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

శ్రీవారి సన్నిధిలో హరినామ సంకీర్తన

శాయంపేట, సెప్టెంబర్ 11 : మండలంలోని సూరంపేటలోని శ్రీరామదాసు మహిళా భజన మండలి బృందం సభ్యులు శ్రీవారి సన్నిధిలో బుధవారం అఖండ హరినామ సంకీర్తనలు ఆలపించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో 14 మందితో కూడిన భజన మండలి సంకీర్తనలు ఆలపించింది. అధ్యక్షురాలు పగడాల మౌనిక, ఉపాధ్యక్షురాలు బోనాల శ్రీలత, సభ్యులు పీ రాజయ్య, కిష్టయ్య, లక్ష్మి, విజేత, వజ్ర, దేవి, వసంత, పుష్పలీల, రేణుక, శ్రీరామదాసు భజన మండలి మండల అధ్యక్షుడు మన్నెం రాంరెడ్డి పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 17 మందికి జరిమానా

సుబేదారి,సెప్టెంబర్11: హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 17 మందికి రూ.20,800 జరిమానా విధించినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షుకూర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మురుగుకాలువ నిర్మించాలి

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 11 : గ్రేటర్ 56వ డివిజన్ గోపాల్‌పూర్ మారుతీకాలనీ రోడ్ నంబర్-2లో మురుగుకాలువ నిర్మించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకు బుధవారం మారుతీకాలనీ డీవెల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మురుగుకాలువ నిర్మాణానికి రూ.3.95లక్షలు ఖర్చవుతుండగా ఇందులో 20శాతం కాలనీవాసులు చెల్లించాలనడంతో గ్రేటర్‌కు గత ఏడాది రూ.80వేలు డీడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇంతవరకూ ఏ అధికారి వచ్చి మురుగుకాలువ నిర్మాణం విషయంలో చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. సమస్య తీవ్రంగా మారిందని, దోమల కారణంగా రోగాలకు గురవుతున్నామని, వెంటనే స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు.

మండల పరిషత్ కార్యాలయాన్ని తరలించండి

ఐనవోలు : మండల పరిషత్ కార్యాలయాన్ని ఐనవోలుకు తీసుకురావాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ మండలం ఏర్పడి పదేళ్లయినా కార్యాలయాన్ని హనుమకొండలోనే నిర్వహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐనవోలు పోలీసు స్టేషన్ పరిధిలో వెంకటాపురం, గర్నిశపల్లి లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నెల 17లోగా స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. లింగయ్య, వాసుదేవరెడ్డి, గోపాల్‌రావు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

కమలాపూర్, సెప్టెంబర్ 11 : మండలంలోని కన్నూరు గ్రామానికి చెందిన యువకుడు ఈదునూరి క్రాంతికుమార్(30) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ హరికృష్ణ బుధవారం తెలిపారు. క్రాంతికుమార్ హనుమకొండలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. నొప్పి భరించలేక పురుగుల మందు తాగడంతో చికిత్స కోసం హనుమకొండలోని దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి తండ్రి మొగిలి ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ లవకుశరెడ్డి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పలిగిల్లలో మరొకరు..

పరకాల (నడికూడ) : నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన అమ్మ సంతోశ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అదే గ్రామానికి చెందిన నల్ల సుభాష్ రెడ్డి వద్ద అతడు ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసేవాడు. కాగా, ఓనర్‌కు సంతోష్‌కు మధ్య చిన్న వివాదం తలెత్తగా సుభాష్ రెడ్డి అతడిపై పోలీసు కేసు పెట్టాడు. ఈ క్రమంలో పెద్ద మనుషుల మధ్య వివాదాన్ని పరిష్కరించుకోగా సుభాష్ రెడ్డికి సంతోష్ రూ.లక్ష ఇచ్చేలా ఒప్పందం చేశారు. దీంతో డబ్బులు ఇవ్వలేక మానసిక వేదనతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో సంతోష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.

పీడీలకు సన్మానం

కాజీపేట, సెప్టెంబర్ 11: ఫాతిమానగర్‌లోని సెయింట్ గ్యాబ్రియల్ పాఠశాల మైదానంలో ఇటీవల స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు (ఫిజికల్ డైరెక్టర్లు)గా ఉద్యోగోన్నతి పొందిన పీఈటీలను హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. పీడీలు రాజేశ్వర్, సుమలత, సృజన, మధును శాలువాలతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ జిల్లా సెక్రటరీ, ఉపాధ్యక్షుడు తాబేటి రాజేంద్రం, పెరుమాండ్ల సాంబమూర్తి మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ క్రీడాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అసోసియేషన్ బాధ్యులు సతీశ్, నాగరాజు, కోచ్‌లు వినయ్ కుమార్, అర్జున్, ప్రసన్న, కిరణ్మయి పాల్గొన్నారు.

మీడియా పాయింట్ అధ్యక్షుడికి..

హసన్‌పర్తి: హసన్‌పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడిగా ఎలుకరాజు సదానందం ఎన్నికైన సందర్భంగా రజక సహకార సంఘం మండల అధ్యక్షుడు గోపరాజు ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. గోపరాజు యాదగిరి, కుమారస్వామి, సారయ్య, క్రాంతి, కుమారస్వామి పాల్గొన్నారు.

ఫిజికల్ డైరెక్టర్లను సన్మానిస్తున్న జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ బాధ్యులు

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

వెంకటేశ్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 11 : ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న మండలంలోని జగన్నాథపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రావులకార్ వెంకటేశ్‌ను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ బుధవారం సన్మానించారు. పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సైతం పని చేస్తున్న వెంకటేశ్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం హర్షణీయమని వినోద్‌కుమార్ పేర్కొన్నారు.

'సార్వత్రిక విద్య ఎంతో సులభమైనది'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 11 : సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని ఓపెన్ స్కూల్స్ వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టిసింగ్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్‌ను ఇన్‌చార్జి హెచ్ఎం వీరభద్రం, అసిస్టెంట్ కోఆర్డినేటర్ గుజ్జ వెంకటేశంతో కలిసి ఆవిష్కరించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్లలో ప్రవేశాలు పొందేవారు అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించాలని సూచించారు. ఉపాధ్యాయులు పిల్లి శ్రీనివాసులు, వల్లపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఏ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, సునిత, కమలశ్రీ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

శాయంపేట, సెప్టెంబర్ 11 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని సీఐ రంజిత్‌రావు కోరారు. శాయంపేట బస్టాండ్ సెంటర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుపై వ్యాపారస్తులు, గ్రామ ప్రజలతో బుధవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాయంపేటలో ఇరవై మందికిపైగా ఎన్ఆర్ ఐలు ఉన్నారని, ఎంతో మంది విద్యావంతులు, వ్యాపారస్తులు ఉన్నారని, అందరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు వాహనాలను రోడ్లపై నిలుపవద్దని హెచ్చరించారు. నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రమోద్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

అర్బన్ హెల్త్ సెంటర్లలో తనిఖీలు చేస్తున్న డీఎంహెచ్‌వో

వరంగల్, సెప్టెంబర్ 11 : నగర పరిధిలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రా